క్లుప్తంగా

పరామర్శ



మంజులతను పరామర్శిస్తున్న విజయ తదితరులు

ఇచ్ఛాపురం టౌన్: మున్సిపాలిటీలోని 6వ వార్డు కౌన్సిలర్ పరపటి మంజులత తండ్రి జి.కేశవరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో వారి కుటుంబాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ పిరియా విజయ మంగళవారం పరామర్శించారు. ఆమెతో పాటు ఎంపీపీ బోర పుష్ప, కౌన్సిలర్ జగన్, కారింగి మోహనరావు, సాలిన డిల్లి, చల్లా దేవరాజు, బి.లక్ష్మీనారాయణ, అవినాష్, కె.త్రినాథ్ పాల్గొన్నారు.

బస్టాండ్ ప్రారంభం



బస్టాండ్ ప్రారంభోత్సవంలో ఎంపీపీ దేవదాస్‌రెడ్డి తదితరులు

కంచిలి: మండలంలోని పోలేరు పంచాయతీ పరిధి గలబగంగాధరపురం గ్రామంలో మండల పరిషత్ సాధారణ నిధులు రూ.5 లక్షలతో నిర్మించిన బస్టాండ్‌ను సర్పంచ్ బల్ల చారుమతిదేవి ఆధ్వర్యంలో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి చేతులమీదుగా మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రయాణికుల సౌకర్యార్థం మండల పరిషత్ నిధులు వెచ్చించి బస్టాండ్ ఏర్పాటు చేశామని తెలియజేశారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, పార్టీ నేతలు లడ్డుకేశవపాత్రో, దుర్గాసి ధర్మారావు, కొణపల సురేష్, తలగాన తిరుపతిరావు, గుమ్మడి గోపాలరావు, ముంగారి రఘునాథ్, సందేష్, చిన్నారావు, బుడ్డెపు మోహనరావు, లోహిదాస్, మోహనారావు, కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

19 నుంచి హాల్ టికెట్లు

ఇచ్ఛాపురం: ఈనెల 21వ తేదీన స్థానిక ఆదర్శ పాఠశాలలో ప్రవేశాల కోసం నిర్వహించనున్న పరీక్షకు సంబంధించి, ఈనెల 19వ తేదీ నుంచి హాల్ టికెట్లు జారీ చేయనున్నామని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డి.వైకుంఠరావు మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. హాల్ టికెట్లను ఆదర్శ పాఠశాల వెబ్‌సైట్ నుంచి అప్లికేషన్ ఐడీ, పుట్టిన తేదీల సాయంతో డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. ఆదర్శ పాఠశాలకు ఈనెల 19వ తేదీన వస్తే హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసి ఇస్తామన్నారు.

ఆర్థిక సాయం అందజేత



నేతాజీకి నగదు అందిస్తున్న ఆర్.భైరిపురం గ్రామస్తులు

కవిటి: మండలంలోని కొత్తపుట్టుగకు చెందిన నర్తు నేతాజీ అనే యువకుడు కిడ్నీవ్యాధి బారినపడ్డాడు. దీంతో కుటుంబ పరిస్థితి తెలుసుకున్న ఆర్.భైరిపురం గ్రామస్తులు తమవంతుగా రూ.67,600లు సమీకరించారు. ఈ మొత్తాన్ని బాధితుడు నేతాజీకి మంగళవారం అందించారు. ఇటీవల వైద్య పరీక్షలు చేసిన నిపుణులు కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేసేందుకు రూ.10 లక్షలు అవుతాయని చెప్పారు. తనతల్లి బిడ్డకు కిడ్నీ దానం చేసేందుకు ముందుకు వచ్చింది. కానీ మార్పిడి కోసం కనీసం డబ్బులు కావాల్సిన అవసరం ఉంది. అందువలన మరింత మంది దాతలు స్పందించాలని కోరుతున్నారు.

నాటుసారా ధ్వంసం



మద్యం ధ్వంసం చేస్తున్న అధికారులు

సోంపేట: స్థానిక ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన నాటుసారా, మద్యాన్ని ఎక్సైజ్ అధికారుల ఆధ్వర్యంలో ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సీఐ కె.బేబి మంగళవారం తెలిపారు. 29 477 లీటర్ల నాటుసారా, 41 లీటర్ల మద్యం , 2.5 లీటర్ల టిన్ బీర్ బోటళ్లను ధ్వంసం చేశామన్నారు. కార్యక్రమంలో పలాస ఎక్సైజ్ సూపరిండెంట్ ఎంవీ గోపాలకృష్ణ, ప్రొహిబిషన్ ఇన్‌స్పెక్టర్ కె.భానుచందర్, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతకు అవస్థలు

- విద్యుత్ సరఫరాకు తరచూ అంతరాయం
- సాగునీటికి తప్పని ఇబ్బందులు



బొరివంకలో వరిపైరు

కవిటి: ఆరుగాలం శ్రమించి పంటలు పండిస్తున్న అన్నదాతకు పంట చేతికందే దశలో అవస్థలు వెంటాడుతున్నాయి. మండలంలోని బీల ప్రాంతంలో ప్రస్తుత రబీ సీజన్‌లో వరితో పాటు చోడిపంట సాగు చేస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్న గణాంకాల ప్రకారం 182 ఎకరాల్లో వరిసాగు, 131 ఎకరాల్లో చోడి పంట సాగుచేస్తున్నారు. ప్రస్తుతం ఆయా పంటల గింజలు పాలు పోసుకుని గట్టిపడే దశలో నీటి లభ్యత అన్నదాతను వేధిస్తోంది. ప్రధానంగా ఇక్కడ ఉచిత విద్యుత్ పథకంతో నడిచే విద్యుత్ మోటార్ల కిందే సాగు చేపడుతున్నారు. అయితే నిత్యం విద్యుత్ సరఫరాలో అంతరాయాలతో పూర్తిస్థాయిలో పంటకు నీరు అందించలేకపోతున్నారు. కనీసం ఆరుతడి పంట చోడికి కూడా సాగునీరు అందించలేని దయనీయ పరిస్థితి నెలకొంది.

కవిటి మండలంలో...

మండలంలోని మాణిక్యపురం, బల్లిపుట్టుగ, కుసుంపురం, వరక, బెజ్జిపుట్టుగ, కవిటి, జగతి, కపాసుకుద్ది రెవెన్యూ గ్రామాల పరిధిలో వరి పంటను సాగు చేస్తున్నారు. ప్రధానంగా క్షేత్రస్థాయిలో విద్యుత్ సరఫరాలో సిబ్బంది నిర్లక్ష్య వైఖరి కారణంగానే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జంగిల్ క్లియరెన్స్ పనులు సక్రమంగా చేయకపోవడం, పరికరాలు మార్పులు సకాలంలో చేపట్టకపోవడమే ఈ విద్యుత్ సమస్యలకు కారణంగా చెబుతున్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తే ఈ సమస్యలకు ఫుల్‌స్టాప్ పెట్టొచ్చనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. మరోవైపు సాగునీటి కష్టాల పరిస్థితి అటుంచితే పండిన పంట చేతికందే దశలో అడవి పందులు, పక్షులు నష్ట పరుస్తున్నాయి. ఒకవైపు నీరులేక పంట ఎండుతుంటే, ఉన్న కొద్ది పంట కూడా వన్యప్రాణుల దాడులతో తీవ్రంగా నష్టాలను చవిచూడాల్సి వస్తోందని వాపోతున్నారు.

ఇబ్బందులు తప్పడం లేదు

ప్రస్తుతం చోడిపంట చేతికి అందే దశలో ఉంది. ఈ దశలో వెన్ను నుంచి వచ్చిన గింజలు పాలు పోసుకుని గట్టిపడి నాణ్యమైన పంట దక్కాలంటే పూర్తిస్థాయిలో నీరు ఉండాలి. కవిటి రెవెన్యూ పరిధిలో విద్యుత్ అంతరాయాలకు అడ్డే లేకుండా పోతోంది. విద్యుత్‌శాఖ సిబ్బంది ఈ విషయంలో రైతు కష్టాన్ని గుర్తించాలి.

– జి.భాస్కరరావు, రైతు, కవిటి

సక్రమంగా అందించాం

రబీ సీజన్‌లో దాదాపుగా సక్రమంగానే కరెంట్ అందించాం. కానీ రైతులు తమ కనెక్షన్‌కు విద్యుత్ సరఫరా లేదనే ఫీజ్ ఆఫ్ కాల్స్ వస్తే ఎల్‌సీ తీసుకోవాల్సి వస్తోంది. అయినప్పటికీ రైతుల కోరిక మేరకు సరఫరాలో లోపాలు లేకుండా చర్యలు తీసుకుంటాము.

– శ్రీనివాస్, ట్రాన్స్‌కో ఇంజినీర్, కవిటి మండలం

మున్సిపల్ కార్మికుల ధర్నా



కమిషనర్ రమేష్‌కి వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

ఇచ్ఛాపురం: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న కొత్త విధానాలతో అవుట్ సోర్సింగ్ కార్మికులకు సమస్యలు తలెత్తుతున్నాయని మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వచ్చి 11 నెలలవుతున్నా ఇంకా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆప్కాస్ రద్దుచేస్తే కార్మికులను పర్మినెంట్ చేయాలని, మృతి చెందిన కార్మిక కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిటైర్‌మెంట్ పొందిన ఉద్యోగి కుటుంబానికి బెనిఫిట్‌గా రూ.5 లక్షలు ప్రభుత్వం చెల్లించాలని కోరారు. అనంతరం కమిషనర్ ఎస్.రమేష్‌కి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు రమేష్ పట్నాయక్, లిమ్మాయి, లక్ష్మణ్, మంగళసత్తు, గంగాధర్ రథో తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కు నమోదు చేసుకోవాలి



మాట్లాడుతున్న ఎన్నికల అధికారి పద్మావతి

ఇచ్ఛాపురం టౌన్: యువత 18 ఏళ్లు నిండిన వెంటనే ఓటుహక్కు కోసం నమోదు చేసుకోవాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి పద్మావతి సూచించారు. పట్టణంలోని రోటరీ హాల్‌లో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఓటు నమోదు, తొలగింపు విధానాలపై అవగాహన కల్పించారు. అయితే ఒడిశా ఓటర్లను ఆంధ్రా ఓటర్ల జాబితా నుంచి తొలగించాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు చిట్టిబాబు సూచించారు. స్థానికుల పేర్లను జాబితా నుంచి తొలగించేటపుడు స్థానిక ప్రజాప్రతినిధులు, బీఎల్‌వోలకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.వెంకటరావు, ప్రకాష్‌రావు పట్నాయక్, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి రాజు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన అవసరం



టెక్కలి రూరల్: గాలిలో నీటితో విన్యాసాలు చేస్తున్న సిబ్బంది



కాశీబుగ్గ: మాక్‌డ్రిల్ చేపడుతున్న సిబ్బంది



టెక్కలి: కోటబొమ్మాళిలో అగ్నిమాపక శాఖ సిబ్బంది విన్యాసాలు



ఇచ్ఛాపురం: మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్న దృశ్యం



సోంపేట: అగ్నిమాపక విన్యాసాలు ప్రదర్శిస్తున్న సిబ్బంది

సోంపేట: అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని అగ్నిమాపక శాఖాధికారి ఎస్.మోహనరావు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని కాంప్లెక్స్ వద్ద అగ్నిమాపక విన్యాసాలు సోమవారం ప్రదర్శించారు. కార్యక్రమంలో సిబ్బంది యుగంధర్, ప్రేమ్‌కుమార్, మన్మథరావు, రాము, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా స్థానిక అగ్నిమాక సిబ్బంది నిర్వహించిన మాక్‌డ్రిల్ అందరినీ ఆకట్టుకుంది. అగ్నిమాపక అధికారి కె.ప్రశాంత్ అధ్వర్యంలో అగ్ని ప్రమాదాలు జరిగేటప్పుడు ప్రజలను ఏవిధంగా రక్షిస్తారో మాక్‌డ్రిల్ ద్వారా వివరించారు. అనంతరం స్థానిక జ్ఞాన భారతి విద్యార్థులతో పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది ఆర్.సూర్యారావు, ఎస్.నీలాచలం, టి.కామరాజు, డి.ప్రసాద్, వై.ఈశ్వరరావు, ఎల్.నరేష్, పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా కోటబొమ్మాళి అగ్నిమాపక శాఖ కార్యాలయ సిబ్బంది మంగళవారం చేపట్టిన పలు విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు నియంత్రించే వివిధ రకాల పద్ధతులపై ప్రజలకు అవగాహన కల్పించారు.

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో వివేకానంద మార్గ్ ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా పలాస అగ్నిమాపక కేంద్రం సిబ్బంది మాక్‌డ్రిల్ నిర్వహించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది

టెక్కలి రూరల్: స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ అవరణలో అగ్నిమాపక అధికారి బి.సూర్యారావు అధ్వర్యంలో అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

పైపులైన్ పనులు పరిశీలన



పైపులైన్ పనులు పరిశీలిస్తున్న కమిషనర్ రామారావు

కాశీబుగ్గ: ఉద్దానం ప్రాజెక్ట్ నుంచి పలాస-కాశీబుగ్గ జంట పట్టణాలకు తాగునీరు సరఫరా కోసం వేస్తున్న పైపులైన్ పనులను మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు పరిశీలించారు. ఉద్దానం మంచినీటి ప్రాజెక్టు నుంచి వాటర్ సప్లయ్ కోసం పైపులైన్ పనులకు సంబంధించిన కొత్త పైపులు రావడంతో పరిశీలించారు. కాశీబుగ్గ పాత జాతీయ రహదారి అక్కుపల్లి కూడలి నుంచి ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం వరకు ఓవర్ హెడ్ ట్యాంకుల వరకు జరుగుతున్న క్షేత్రస్థాయి పనులు అడిగి తెలుసుకున్నారు.

కోనేరును అభివృద్ధి చేయండి



ఎమ్మెల్యే శిరీషకు వినతిపత్రం అందజేస్తున్న వాకర్స్ క్లబ్ సభ్యులు

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి కేటీ రోడ్డులోని ముత్యాలమ్మ కోనేరు(నెహ్రూ పార్క్)ను అభివృద్ధి చేయాలని వాకర్స్ క్లబ్ సభ్యులు కోరారు. ఈ మేరకు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషను మంగళవారం ఆమె కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పలాస-కాశీబుగ్గ వాకర్స్ క్లబ్ సభ్యులు పండిట్ రాజేంద్ర, బోయిన సత్యానంద్, దడియాల నరసింహులు, లండ నాగరాజు, రాము పాత్రో, బండారు బుజ్జి, బోనెల బైరాగి, శిష్టు వసంతు, వెంగళ సూర్యప్రకాష్, సీహెచ్ వాసు, బొంపల్లి అప్పారావు, బెల్లాల శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

బీరు బాటిళ్లతో ఒకరు అరెస్టు

ఇచ్ఛాపురం టౌన్: ఒడిశా నుంచి అక్రమంగా 48 టిన్ బీర్లను తరలిస్తున్న పెదిని శంకర్ అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ పి.దుర్గాప్రసాద్ మంగళవారం తెలిపారు. అలాగే ఈనెల 14న రత్తకన్నలో బహిరంగంగా మద్యం సేవిస్తున్న ఒకరిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు చెప్పారు. అదేవిధంగా మద్యం అమ్మకాలు చేస్తున్న బొరివంకకు చెందిన దళాయి సుకంతి, కుసుంపురానికి చెందిన కె.దుర్యోధనలపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం

టెక్కలి: ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని యూటీఎఫ్ నాయకులు ఎల్.బాబురావు, బి.శ్రీరామ్మూర్తి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతంపై మంగళవారం టెక్కలిలో సదస్సు నిర్వహించి కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బి.శంకరరావు, వైకుంఠరావు, కె.కామేశ్వరరావు, వి.సింహాచలం, కుమారస్వామి, దాలయ్య, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

టెక్కలి రూరల్: పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని కోటబొమ్మాళి ఎంఈవో ఎల్వీ ప్రతాప్ అన్నారు. పోషకాహార వారోత్సవాలు పురస్కరించుకొని కోటబొమ్మాళి మండలం సీతన్నపేట అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సీడీపీవో హైమావతి, ఏసీడీపీవో రూపలత, సూపర్‌వైజర్ సత్యప్రియ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల కొలువు



మున్సిపాలిటీలోని సంతపేట వద్దనున్న జర్నలిస్టు కాలనీలో సమస్యలు కొలువుదీరాయి. అయినా అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో సుమారు 150 కుటుంబాలు నివసిస్తున్నప్పటికీ తాగునీరు, రోడ్లు, కాలువలు లేక తీవ్ర ఇబ్బందుపడుతున్నారు. బాహుదా నది సమీపంలో తమ కాలనీ ఉన్నా తాగునీటి కోసం అవస్థలు తప్పడం లేదని వాపోతున్నారు. అలాగే కాలువలు లేకపోవడంతో మురుగునీరు నిల్వ అయ్యి, దోమల సమస్య ఎక్కువగా ఉన్నట్లు వారు తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

– ఇచ్ఛాపురం టౌన్

ప్రారంభమెన్నడో..?



కంచిలి మండలంలో మఠం సరియాపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో అధునాతన సౌకర్యాలతో నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ ప్రారంభానికి నోచుకోవడం లేదు. రూ.లక్షలు వెచ్చించి సుమారు ఏడాది క్రితం ఈ హెల్త్ యూనిట్ నిర్మాణం పూర్తి చేశారు. ఈ భవనంలోనే అన్ని వసతులతో కూడిన ఐసోలేషన్ వార్డు కూడా ఏర్పాటు చేశారు. కానీ భవనం ప్రారంభించకపోవడంతో ఉపయోగం లేకుండా పోతోంది. అందువలన ఇప్పటికైనా అధికారులు స్పందించి భవన సముదాయాన్ని ప్రారంభించే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

– కంచిలి

అసాంఘిక పనులకు అడ్డా



డివిజన్ కేంద్రమైన టెక్కలిలో ఉప విద్యాశాఖాధికారి, మండల విద్యాశాఖాధికారి కార్యాలయ ప్రాంగణాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయి. స్థానిక జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి కూతవేటు దూరంలో వ్యవసాయ శాఖ డివిజన్ కార్యాలయానికి ఆనుకుని ఉన్నటువంటి ఈ కార్యాలయాల ప్రాంగణాలు పూర్తిగా మద్యం బాటిళ్లతో నిండి ఉన్నాయి. ఈ ప్రాంతంలో విద్యుత్ దీపాలు, పోలీసుల నిఘా లేకపోవడంతో చీకటిపడితే ఆకతాయిలు మద్యం సేవిస్తున్నారు. అందువలన అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

– టెక్కలి

వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



వంతెన పరిశీలిస్తున్న పిరియా విజయ తదితరులు

ఇచ్ఛాపురం రూరల్: కూలిన బాహుదానది వంతెన స్థానంలో కొత్త వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ కోరారు. మండలం, పట్టణంలోని వైఎస్సార్‌సీపీ నేతలతో కలిసి బాహుదా వంతెనను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తమ ప్రభుత్వ హయాంలో టెండర్ ప్రక్రియ పూర్తయితే, దాన్ని కూటమి ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో వంతెన నిర్మాణం చాలా అవసరమని పేర్కొన్నారు. తక్షణమే కూటమి ప్రభుత్వం నూతన వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆమెతో పాటు ఎంపీపీ బోర పుష్ప, మున్సిపాలిటీ వైస్ చైర్పర్సన్లు ఉలాల భారతి దివ్య, లాభాల స్వర్ణమణి, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, కౌన్సిలర్లు బచ్చు జగన్, సర్పంచ్‌లు కారంగి త్రినాథ్‌రెడ్డి, నీలాపు సారథిరెడ్డి, దుక్క ధనలక్ష్మి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, సాలిన ఢిల్లీ, కాళ్ల మదన్, బొండాడ మహేష్, ప్రత్తి అన్వేష్, సల్ల దేవరాజు, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

ఇచ్ఛాపురం: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని స్థానిక మున్సిపల్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలల సిబ్బంది తెలిపారు. సమీపంలోని అంగన్‌వాడీ కేంద్రాలు, చిన్నారుల ఇళ్లను మంగళవారం సందర్శించి, చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్లు, సీఆర్‌ఎంటీలు, సమగ్ర శిక్ష సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యంత్ర పరికరాలు వినియోగించుకోవాలి

టెక్కలి రూరల్: కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లలో అద్దె ప్రాతిపదికన అందించే వ్యవసాయ యంత్ర పరికరాలను రైతులు వినియోగించుకోవాలని టెక్కలి ఏడీఏ బి.వి.తిరుమలరావు సూచించారు. మండలంలోని రేగులపాడు సచివాలయం పరిధిలోని కమ్యూనిటీ హైరింగ్ సెంటర్‌ను మంగళవారం ఆయన సందర్శించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావు, వీఏఏ కె.భవాని తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం టౌన్: ప్రభుత్వ ఆదేశాల మేరకు కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లలో ఉన్న వ్యవసాయ పనిముట్లు అద్దెకు ఇవ్వడం జరుగుతుందని వ్యవసాయ అధికారి టి.భార్గవి తెలిపారు. మున్సిపాలిటీలోని బెల్లుపడ, రత్తకన్నల్లో రైతులతో సమావేశం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకుడు మల్లేశ్వరరావు, ప్రవీణ్, హరిత, దీక్షిత్, వెంకటేష్, భవానీ పాల్గొన్నారు.